# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

**Bullet Edition**

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 www.prajaswaramdailly.com 2 PM


## హైదరాబాద్ శివారులో భూకంపం

హైదరాబాద్ శివారులో భూకంపం వచ్చింది. గాజులరామారంలోని మెట్‌ఖాన్‌గూడా ప్రాంతంలో మంగళవారం ఉదయం 10:10 గంటలకు భూమి కంపించినట్లు శబ్దం వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. పలు గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌ల నుంచి భయంతో బయటికి స్థానికులు పరుగులు తీశారు. శబ్దం భూకంపం వల్ల వచ్చిందా.. లేదా ఇతర పేలుడు పదార్థాల వల్ల వచ్చిందా అనే అంశంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. **(హైదరాబాద్)**



## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో

# తెలంగాణలో దౌర్జన్యాలు..



**ఢిల్లీ, ప్రజాస్వరం**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో అనేక రకాల దౌర్జన్యాలు జరుగుతున్నాయని లోక్ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సీఎం సొంత జిల్లాలో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఈ అంశంలో ప్రభుత్వ తీరును సభ ఖండించాలని కోరుతున్నానని అన్నారు.

## రాజకీయ పబ్బం గడుపుకునేందుకే..

**కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

బీజేపీ నేతల ఒత్తిడి వల్లే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మహాదేవప్ప ఆత్మహత్యకు రాంచందర్ రావు, డీకే అరుణ బాధ్యత వహించాలని అన్నారు. సొంత పార్టీ నేతలు ఒత్తిడి చేస్తేనే బీజేపీ నేత సూసైడ్ చేసుకున్నారన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బీజేపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాజకీయం కోసం బీజేపీ నేతలు ఇంతగా దిగజారుతారా? అని ప్రశ్నించారు. మహాదేవ్ కి బీ ఫారం ఇచ్చాక ఏమయిందో బీజేపీ నేతలే చెప్పాలని అన్నారు.

## బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ఎంపీ లక్ష్మణ్**

**ఢిల్లీ, ప్రజాస్వరం**

మక్తల్ బీజేపీ కార్యకర్త మహాదేవ్ ఆత్మహత్య అంశాన్ని రాజ్యసభలో ప్రస్తావించానని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. సీఎం సొంత జిల్లాలో మంత్రి, అధికార పార్టీ ఒత్తిడి మేరకే అభ్యర్థి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఈ దారుణ సంఘటనను సభాముఖంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. బాధ్యులైనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని బీజేపీ ఎంపీ కే. లక్ష్మణ్ అన్నారు.



## డీజీపీ కార్యాలయం వద్ద బీజేపీ ఆందోళన, ఉద్రిక్తత





**బీజేపీ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం**

**కింద పడిన డీసీపీ శిల్పవల్లి**

**హైదరాబాద్,ప్రజాస్వరం**

నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో తమ పార్టీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ కారణమంటూ హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయం ముట్టడికి బీజేపీ ఆందోళనకు దిగింది. పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసులు వారిని అడుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో బీజేపీ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. తోపులాటలో ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి కిందపడి పోయారు. మహదేవప్ప ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు.

## కాంగ్రెస్ నాయకుల బెదిరింపులతోనే మహాదేవ్ ఆత్మహత్య

**కేంద్రమంత్రి బండి సంజయ్**

కరీంనగర్, ప్రజాస్వరం

కాంగ్రెస్ నాయకుల బెదిరింపులతోనే బీజేపీ అభ్యర్థి మహాదేవ్ ఆత్మహత్య చేసుకున్నాడని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. పోటీ నుంచి తప్పుకోవాలని మహాదేవ్ పై ఒత్తిడి చేశారన్నారు. ఇది ఆత్మహత్య కాదు, కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగా మేము భావిస్తున్నాం అని అన్నారు. కేసీఆర్ నే మెడలు వంచి బండకేసి కొట్టిన మాకు కాంగ్రెస్ పార్టీ ఎంత? అని అన్నారు. దమ్మూ, ధైర్యం ఉంటే నేరుగా ఎన్నికల్లో కొట్లాడాలని అన్నారు.



## మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎన్నిక రద్దు

మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎన్నిక రద్దు అయ్యింది. బీజేపీ అభ్యర్థి మహాదేవ్ మృతితో ఎలక్షన్ రద్దు చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారి శ్రీరామ్ ఈ విషయాన్ని ప్రకటించారు.

సర్కిల్లో.. మృతుడు మహదేవ్



## 26న విజయ్, రష్మిక పెళ్లి?



**టాలీవుడ్, ప్రజాస్వరం**

హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక ఈ నెల 26న పెళ్లి చేసుకోబోతున్నట్లు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. మార్చి 4న వీరి రిసెప్షన్ హైదరాబాద్ లోనే జరగనుందని సినీ వర్గాల్లో చర్చించుకుంటున్నారు.

## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

**నోటీసు ఇచ్చిన కాంగ్రెస్**

**న్యూఢిల్లీ, ప్రజాస్వరం**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు రంగం సిద్ధం చేస్తున్నాయి . ఈ నేపథ్యంలో స్పీకర్‌ను పదవి నుంచి తొలగించేలా తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు కాంగ్రెస్ పార్టీ నోటీసు ఇచ్చింది.



## కీచక టీచర్.. రిమాండ్కు తరలింపు

**పోచారం, ప్రజాస్వరం**





పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై లైంగిక వేధింపులకు గురైంది. విద్యార్థినిని ఉపాధ్యాయుడు పర్రే మైటీన్ ట్రాప్ చేసి రహస్యంగా పెళ్లి చేసుకున్నట్లు ఆరోపణలు వినిస్తున్నాయి. విద్యార్థిని మెడలో పసుపు తాడు గమనించి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థిని తండ్రి ఫిర్యాదుతో నిందితుడిపై పోక్సో కేసు.. రిమాండ్ కు తరలించారు. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోక్సో కేసు నమోదైంది. 20 రోజుల క్రితమే ఉపాధ్యాయుడిపై కేసు నమోదు కాగా ఆలస్యంగా వెలుగు చూసింది.

## రూ.700 కోట్ల విలువైన భూమికి హైడ్రా అండ

**శేరిలింగంపల్లి, ప్రజాస్వరం**

రూ.700 కోట్ల విలువైన భూమికి హైడ్రా కాపాడింది. కొండాపూర్–శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం– మదీనాగూడ మార్గంలో హైడ్రా ఆపరేషన్ చేపట్టింది. స్థానిక జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. మట్టి పోసి ప్లాట్లుగా చేసి అమ్మకానికి సిద్ధం చేశారు. ఈ మేరకు కబ్జాదారులపై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టి కుంట చుట్టూ హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారు.